బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

ఎస్పీ అశోక్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాలరూరల్, ఆగస్టు 12 : బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన పలు ఫిర్యాదులను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూస్తున్నామని ఎస్పీ తెలిపారు.

స్కాలర్‌షిప్‌ల విడుదల కోసం విద్యార్థుల ఉద్యమం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

జగిత్యాల అర్బన్, ఆగస్టు 12: సీఎం గారూ మా చదువులు ఆపొద్దు అంటూ పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వం మూడేళ్లుగా స్కాలర్‌షిప్‌ల బకాయిలు విడుదల చేయకపోవడంతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని, సర్టిఫికెట్లు పొందలేకపోతున్నామన్నారు. విద్యార్థుల ఇతర అవసరాల ఖర్చులే తలకు మించిన భారంగా మారాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని విద్యార్థుల పక్షాన యాజమాన్యాలు విజ్ఞప్తి చేశారు. రామకృష్ణ నలంద పాల్గొన్నారు.

పెద్దాపూర్ గురుకులాన్ని సందర్శించనున్న డిప్యూటీ సీఎం

జగిత్యాల, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామ శివారులోని గురుకుల పాఠశాలను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఈ నెల 13న సందర్శించనున్నట్లు ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం తెలిపారు. గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటనపై పరిశీలన జరిపి పాఠశాలలోని సమస్యలు తెలుసుకోనున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో డిప్యూటీ సీఎం పాఠశాలకు చేరుకుంటారన్నారు. విద్యార్థుల మృతికి గల కారణాలపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

గల్ఫ్ సంక్షేమం పై ప్రభుత్వం సమాలోచన

జగిత్యాలరూరల్, ఆగస్టు 12 : గల్ఫ్‌కార్మికుల సంక్షేమం కోసం తక్షణం తీసుకోవాల్సిన చర్యల గురించి సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సచివాలయంలో సమావేశం నిర్వహించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చొరవతో జరిగిన ఈసమాలోచనలో మంత్రి పొన్నం ప్రభాకర్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, టీపీసీసీ ఎన్నారైసెల్ ఛైర్మన్ డా. వినోద్‌కుమార్, టీపీసీసీ ఎన్నారైసెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, కార్యచరణ గురించి చర్చించారు.

పరిహారమే కీలకం



జగిత్యాల గుండా వెళ్తున్న జాతీయ రహదారి

- మార్కెట్ ధర చెల్లించాలని భూ నిర్వాసితులకు డిమాండ్
- భూ సేకరణ...అభ్యంతరాల స్వీకరణ
- 63వ నంబరు జాతీయ రహదారి విస్తరణకు రైతులతో సమావేశాలు

జగిత్యాల, జూలై 12 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి 63 విస్తరణలో భాగంగా సేకరించే భూమికి పరిహారం చెల్లింపు నిర్ణయం కీలకంగా మారింది. సేకరించనున్న భూమికి పరిహారం నిర్ణయం విషయంలో అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. ప్రభుత్వం చెల్లించే పరిహారానికి రైతులు డిమాండ్ చేసే ధరలకు వ్యత్యాసం అధికంగా ఉంటుండడంతో ఎంత చెల్లించాలన్నది నిర్ధారించడమే ప్రధాన సమస్యగా మారింది. చాలా ప్రాంతాల్లో వ్యవసాయ భూములే నష్టపోతుండగా పలు వెంచర్లకు అను కూల మైన భూములు సైతం ఇందులో ఉన్నాయి. ఈ భూములను జాతీయ రహదారి విస్తరణకు అప్పగిస్తే రూ. కోట్లలో నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జాతీయ రహదారిని ఫోర్ లైన్స్‌గా విస్తరించడం కోసం గుర్తించిన భూమి పరిసరాల్లో పలు వెంచర్లు వెలిశాయి. ఇళ్ల స్థలాల కోసం విక్రయించిన వ్యవసాయ భూమికి పలు ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు రూ. కోట్లలో ధర చెల్లించినట్లు ప్రచారం జరుగుతోంది. ఒక్కో ఎకరానికి రూ. కోటి నుంచి రూ. 3 కోట్ల వరకు పరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

జిల్లాలో 27 గ్రామాల్లో.. 250 హెక్టార్లు భూమి...

జిల్లా వ్యాప్తంగా 27 గ్రామాల్లో సుమారు 250 హెక్టార్ల భూమిని సేకరించాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్‌లో 5 గ్రామాల్లో 240 మంది రైతులకు చెందిన 42 హెక్టార్ల భూమిని, కోరుట్ల రెవెన్యూ డివిజన్‌లో 6 గ్రామాల్లో 317 మంది రైతులకు చెందిన 65 హెక్టార్ల భూమిని, జగిత్యాల రెవెన్యూ డివిజన్‌లో 16 గ్రామాల్లో 712 మంది రైతులకు చెందిన 141 హెక్టార్ల భూమిని సేకరించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఇందుకు అవసరమైన సర్వేను అధికారులు పూర్తి చేశారు.

జిల్లాలో 69.300 కిలో మీటర్ల విస్తరణ..

నిజామాబాద్ జిల్లా బోదన్ నుంచి జగిత్యాల, మంచిర్యాల మీదుగా మహారాష్ట్రలోని సిరొంచ నుంచి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జగ్దల్‌పూర్ వరకు 63 వ నంబరు జాతీయ రహ దారి విస్తరించి ఉంది. 2017 సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా పెర్కిట్ నుంచి మంచిర్యాల వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవేను నిర్మించాలని తల పెట్టినప్పటికీ పలు కారణాల వల్ల ఆ అంశాన్ని పక్కన బెట్టారు. పెర్కిట్ నుంచి మంచిర్యాల వరకు 143 కిలో మీటర్ల దూరం ప్రస్తుతం ఉన్న జాతీయ రహదారిని ఫోర్‌లైన్స్‌గా విస్తరించడానికి నిర్ణయించారు. ఇందులో నిజామాబాద్ జిల్లాలో 30.900 కిలో మీటర్లు, జగిత్యాల జిల్లాలో 69.300 కిలో మీటర్లు, మంచిర్యాల జిల్లాలో 41.813 కిలో మీటర్ల పొడవున నాలుగు వరుసల రహదారి నిర్మాణం పనులు నిర్వహించడానికి నిర్ణయించారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లాలో మెట్‌పల్లి డివిజన్‌లో 14 కిలో మీటర్లు, కోరుట్ల డివిజన్‌లో 17 కిలో మీటర్లు, జగిత్యాల డివిజన్‌లో 38 కిలో మీటర్ల మేర నాలుగు వరసల రహదారి విస్తరణ జరుపనున్నారు. నిజామాబాద్ జిల్లా పెర్కిట్ ప్రాంతంలో గల 44వ నంబరు జాతీయ రహదారి నుంచి మోర్తాడ్, కమ్మరిపల్లి, జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి, రాయపట్నం బ్రిడ్జి మీదుగా మంచిర్యాల జిల్లా లక్షెటిపేట, క్యాతన్‌పల్లి, వేంపల్లి, రంగంపేట వరకు నాలుగు రహదారుల విస్తరణ జరుపనున్నారు.

భూ నిర్వాసితులతో కలెక్టర్, ఆర్డీవోల సమావేశాలు..

భూ సేకరణకు సంబంధించి రైతులతో జిల్లా కేంద్రంలో కలెక్టర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో ఇటీవల పర్యావరణంపై సమావేశం నిర్వహించారు. మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల ఆర్డీవోల ఆధ్వర్యంలోనూ ప్రత్యేక సమావేశాలు జరిగాయి. అందులో పాల్గొన్న రైతులు పరిహారం విషయంలో మార్కెట్ ధరలను పరిగణలోకి తీసుకోవాలని విన్నవించినట్లు తెలుస్తోంది. మెట్‌పల్లి, కోరుట్ల, మేడిపల్లి తదితర మండలాలకు చెందిన పలువురు రైతులు ఇప్పటికే వరద కాలువ, జగిత్యాల - నిజామాబాద్ రైల్వే లైన్ నిర్మాణం, గతంలో కాకతీయ కాలువ నిర్మాణాలకు తమ భూములు దారా దత్తం అయ్యాయని ఇప్పుడు తాజాగా జాతీయ రహదారి విస్తరణకు అప్పగించాల్సి రావడంతో తాము వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోందని వాపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారం నామమాత్రంగా ఉంటే తాము మరో చోట వ్యవసాయ భూమిని కొనుగోలు చేయలేమని వాపోతున్నారు.

ఎక్కువ నిధులు అవసరం..

నిజామాబాద్ జిల్లా పెర్కిట్ నుంచి జగిత్యాల జిల్లా మీదుగా మంచి ర్యాల వరకు జాతీయ రహదారిని ఫోర్ లైన్స్‌గా విస్తరించనున్నారు. పరిహారం రైతులు కోరిన విధంగా చెల్లించాలంటే రూ. 500 కోట్లకు మించి ఎక్కువ నిధులు అవసరమని ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. వాణిజ్య పరంగా ఉపయోగించే భూమికి కొంత ఎక్కువ ధర చెల్లించి, వ్యవసాయానికి యోగ్యమైన భూమికి మరో రకమైన ధర చెల్లించాలని భావిస్తున్నారు. పరిహారం ఏ విధంగా నిర్ణయించినా నిధులు ఎక్కువ మొత్తంలో అవసరమవుతాయన్న అంచనా ఉంది.

భూ సేకరణ... అభ్యంతరాల స్వీకరణ

మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల రెవెన్యూ డివిజన్‌లకు చెందిన పలువురు భూ నిర్వాసితులతో పర్యావరణంపై అధికారులు తొలివిడత సమావేశాలను పూర్తి చేశారు. సంబంధిత గ్రామాల్లో సేకరించాలని నిర్ణయించిన భూమి వివరాలు, అందులో ఉన్న వ్యవసాయ పంపు సెట్లు, పైప్ లైన్లు, నీటి ట్యాంకులు, పశువుల షెడ్లు, పండ్ల తోటల వివరాలను ఇప్పటికే అధికారులు నమోదు చేసి రైతులకు వివరించారు. బాధిత రైతులందరికి అధికారులు నోటీసులు జారీ చేశారు. బాధిత రైతులకు చెందిన భూ పత్రాల జిరాక్స్‌లను అధికారులకు అందించాల్సిందిగా సూచించారు. ఇప్పటికే మెజారిటీ రైతులు భూ పత్రాల జిరాక్స్ పత్రాలను అధికారులకు అప్పగించారు. త్వరలో నష్టపరిహారం విషయమై మరోసారి చర్చలు జరపడానికి కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది.

మార్కెట్ ధరలు చెల్లించాలి

కొల్లూరి రవీందర్, భూ నిర్వాసితుడు, తిప్పన్నపేట, జగిత్యాల అర్బన్



63వ నంబరు జాతీయ రహదారిని ఫోర్‌లైన్లుగా విస్తరించడానికి సేకరిస్తున్న భూములకు నష్ట పరిహారం మార్కెట్ ధరలకు అనుగుణంగా ఇవ్వాలి. డిమాండ్ గల భూములను రహదారి విస్తరణలో కోల్పోవడం వల్ల నష్టాల పాలయ్యే ప్రమాదముంది. భూములకు అసలైన మార్కెట్ ధరలను గుర్తించి ఆవిధంగానే పరిహారం అందించాలి. రైతులతో చర్చలు జరిపి అభిప్రాయాలకు అనుగుణంగా అధికారులు నిర్ణయం తీసుకోవాలి.

పరిహారం నిర్ణయం రైతులకు అనుకూలంగా జరగాలి

భూసం సతీష్, భూ నిర్వాసితుడు, గుమ్లాపూర్, కోరుట్ల



భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపులో అధికారులు సరియైన నిర్ణయం తీసుకోవాలి. విలువైన భూములు కోల్పోతుండడం వల్ల నిర్వాసితులు అనేక ఇబ్బం దులు ఎదుర్కొనే ప్రమాదముంది. సంబంధిత భూముల్లో వసతులను కల్పించుకోవడానికి ఆర్థికంగా చాలా నష్టాలు ఎదుర్కొన్నాము. ఆకస్మికంగా భూములు వదులుకోవాల్సి వస్తుండడంతో రైతుల్లో ఆందోళన నెల కొంది. సరియైన న్యాయం జరిగేలా వ్యవహరించి రైతుల్లో నెలకొన్న ఆందోళనను తొలగింపజేయాలి.

హాస్టళ్ల సమస్యలపై నివేదికలను అందించాలి

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

జగిత్యాల, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై నివేదికలను అందించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని 91 వివిధ హాస్టల్స్ స్థితిగతులపై అధికారులు, ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హాస్టల్స్‌లో జరగాల్సిన అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారంపై కలెక్టర్ ద్వారా సాధ్యమైనంత తొందరలో ప్రభుత్వానికి నివేదికలను సమర్పించాలని సూచించారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న వరస సంఘటనలపై అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. జిల్లాలోని హాస్టల్స్‌లో గల మౌలిక వసతులు, భవనాల మరమ్మతులకు సంబంధించి వివరాలను సమర్పించాలన్నారు. రానున్న వారం రోజుల్లో జిల్లాలోని ఒక్కో హాస్టల్‌కు ఒక్కో ప్రత్యేకాధికారిని నియమించి హాస్టల్స్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ అధికారులు, మహాత్మ జ్యోతిబాపూలే, కస్తూర్బా గాంధీ పాఠశాలలు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడంలో మాజీ మంత్రి విఫలం

వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన కొప్పుల ఈశ్వర్ విఫలమయ్యారని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. సోమవారం సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. కొప్పుల ఈశ్వర్ సొంత జిల్లా జగిత్యాలలోని సంక్షేమ హాస్టల్స్‌లో మౌలిక వసతులు కల్పించలేకపోయారన్నారు.

పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో నెలకొన్న విషాద సంఘటనలకు గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలే కారణాలని ఆరోపించారు. పెద్దాపూర్‌లో నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకొని రాకపోవడం, సంబంధిత కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపులో జాప్యం, విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించడం వంటి తప్పిదాలను గత ప్రభుత్వ హయాంలో జరిగాయని విమర్శించారు.

దురలవాట్లతో లక్ష్యాలను చేరుకోలేరు

జగిత్యాల అర్బన్, ఆగస్టు 12: దురలవాట్లు కలిగిన విద్యార్థులు తమ ల క్ష్యాలను చేరుకోవడం అసాధ్యం అని ఇంటర్మీడియేట్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. హార్ట్‌ఫుల్ నెస్ ఫౌండేషన్, రోటరీ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

అలుపెరగని పోరాటంతో సమస్యల పరిష్కారం

టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్యాంసుందర్, భూమేశ్వర్‌లు

జగిత్యాల, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): అలుపెరగని పోరాటంతో సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ నిరంతరం ఉద్యమిస్తుందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవెల శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రజా సంఘాల భవనంలో ఎస్‌టీఎఫ్ఐ 25వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా జెండావిష్కరణ జరిపారు. పాతికేళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తూ రజితోత్సవాలను జరుపుకుంటుండడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తులసి ఆగమయ్య, బన్నా, శ్రీధర్, ప్రసాద్, జయంత్ కుమార్, గోపి, సత్యనారాయణ, రమేశ్ పాల్గొన్నారు.



జెండావిష్కరణ అనంతరం నినాదాలు చేస్తున్న యూటీఎఫ్ ఉపాధ్యాయులు

ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

జగిత్యాల, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి సమస్యలను సంబంధిత శాఖ అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణం లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి కార్యక్ర మానికి అదనపు కలెక్టర్ రాంబాబు హాజరై జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి 91 దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భం గా అదనపు కలెక్టర్ రాంబాబు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు ఆన్‌లైన్ లోని తమ తమ లాగిన్‌లో గల ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి నివేదిక అందించాలన్నారు. ప్రజలకు ప్రభుత్వంపై భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకొని సమాచారం తెలియజేయాలని ఆదేశించారు. శాశ్వత పరిష్కార దిశగా జవాబు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, ఆనంద్ కుమార్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, డీపీవో రఘువరన్‌లతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రాలను అందిస్తున్న బాధితులు

బాలికపై అత్యాచారయత్నం కేసులో
నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష

జగిత్యాలరూరల్, ఆగస్టు 12: ధర్మపురి పోలీస్‌స్టేషన్ పరిధిలోకి చెందిన బాలికను నిందితుడు సాయిని గంగన్న (26)అనే వ్యక్తి అత్యాచారయత్నం చేసిన ఘటనలో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి నీలిమ సోమవారం తీర్పు వెలువరించారు. ఘటన జరిగిన సమయంలో పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో ఆధారా లు సమర్పించారు. సాక్షులను విచారించిన జగిత్యాల న్యాయమూర్తి నీలిమ ఈ మేరకు తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసినవారు శిక్ష నుంచి తప్పించు కోలేరన్నారు. నిందితుడికి జైలుశిక్ష పడేందుకు కృషి చేసిన పీపీ మల్లికార్జున్, ఎస్సై శ్రీకాంత్, సీఎంఎస్ ఎస్‌ఐ రాజునాయక్, కోర్టు కానిస్టేబుల్స్ కిరణ్, రాజులను జిల్లా ఎస్పీ అభినందించారు.

కస్టమర్ కేర్ నంబర్‌కు ఫోన్ చేస్తే నగదు మాయం

జమ్మికుంట రూరల్, ఆగస్టు 12: జమ్మికుంట మండలం నాగంపేట గ్రామానికి చెందిన పంజాల తిరుపతి అనే వ్యక్తి తన స్నేహితుడికి ఫోన్‌పే ద్వారా కొంత నగదును పంపాడు. నగదు ట్రాన్స్‌ఫర్ కాకపోవడంతో గూగుల్‌లో సెర్చ్ చేసి ఆంధ్రాబ్యాంక్ కస్టమర్ కేర్ నంబర్‌కు ఫోన్ చేశాడు. వారు అడిగిన వివరాలన్నీ చెప్పాడు. అప్పటి నుంచి విడతల వారీగా 1,40,999 రూపాయలు బ్యాంకు ఖాతా నుంచి మాయమయ్యాయి. వెంటనే తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.

కారును ఢీ కొన్న డీజిల్ ట్యాంకర్

శంకరపట్నం, ఆగస్టు 12: మండలంలోని కొత్తగట్టు శివారులో కరీంనగర్- వరంగల్ రహదారిపై సోమవారం కారును డీజిల్ ట్యాంకర్ వెనుక నుంచి ఢీ కొట్టిం ది. స్థానికుల కథనం ప్రకారం వరంగల్ వైపు నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న కారు ను వెనక నుంచి వస్తున్న డీజిల్ ట్యాంకర్ ఢీ కొట్టింది. దీంతో కారు వెనుక భాగం దెబ్బతిన్నది. కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న కేశవపట్నం బ్లూకోల్ట్స్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

కొనసాగుతున్న ఎత్తిపోతలు

పెద్దపల్లి/రామడుగు/బోయినపల్లి/ఇల్లంతకుంట, ఆగస్టు 12: శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరులోకి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 3,580 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల ద్వారా మిడ్ మానేరులోకి ఒక మోటార్ ద్వారా 3,150 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. ఎన్టీపీసీ కి, హైదరాబాద్, ఆయా నియోజకవర్గాల ప్రజల తాగునీటి అవసరాల కోసం 430 క్యూ సెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 13.890 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయి. ప్రాజె క్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు లేక వరద తగ్గడం తో ఒక మోటార్ ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నారు. మిడ్ మానేరు ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 27.54 టీఎంసీలకు ప్రస్తుతం 16.49 టీఎంసీల నీరు ఉంది. మిడ్ మానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 6400, కుడి కాలువకు వంద క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు. ఇల్లంతకుంట మండలంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లో 1.13 టీఎంసీల నీరు చేరింది. 3.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి మధ్యమానేరు ద్వారా వచ్చిన 6,400 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి సిద్దిపేట జిల్లాలోని రంగనాయకసాగర్‌కు 6,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

కాకతీయ కాలువకు..

జగిత్యాల, ఆంధ్రజ్యోతి: శ్రీ రాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు నీటి విడుదలను సోమవారం అధికారులు కొన సాగించారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 3,000 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఎస్సారెస్పీలోకి 4,083 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 47.25 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర ములకు కలిపి ప్రాజెక్టు నుంచి 4,083 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

పీఏసీఎస్ సభ్యులు
విధిగా కేవైసీ చేయించుకోవాలి

కరీంనగర్ టౌన్, ఆగస్టు 12: కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలోని 128 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్) సభ్యులంతా తప్పనిసరిగా కేవైసీ వివరాలను డిజిటలైజేషన్ చేయించుకోవాలని బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోని కేడీసీసీ బ్యాంకుకు అనుబంధంగా ఉన్న సంఘాల్లోని సభ్యుల కేవైసీ వివరాలను ఆయా సంఘాల్లో కంప్యూటరైజేషన్ చేస్తున్నట్లు తెలిపారు. ఆధార్‌కార్డు, పాన్‌కార్డు జిరాక్సు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకొని ఆయా సంఘాల్లో సంప్రదించాలని సూచించారు.

అత్త వేధింపులు భరించ లేక
కోడలు ఆత్మహత్య


సృజన (ఫైల్)

కోరుట్ల, ఆగస్టు 12 : కోరుట్ల పట్టణంలో అత్త వేధింపులు భరించలేక కోడలు సోమవారం ఆత్మ హత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని గంగ పేట ప్రాతంలో నివాసం ఉంటున్న పులివేని నరేష్‌తో ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బ గ్రామానికి చెందిన సృజన (28) ఎనిమిదేళ్ల క్రితం వివాహం జరిగింది. నరేష్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లాడు. సృజన గంగంపేట ప్రాంతంలో ఆమె పిల్లలతో కలిసి అద్దే ఇంట్లో నివాసం ఉంటోంది. ఈ క్రమంలో సృజన అత్త ఎకశిల నిరంతరం వేధింపులకు పాల్పడేది. ఈ క్రమంలో సోమవారం ఉదయం అత్త ఎకశిల కోడలితో గొడవ పడింది. దీంతో సృజన విషయాన్ని భర్తకు ఫోన్ ద్వారా వివరించింది. తాను పిల్లలను విడిచి వెలుతున్నానని, పిల్లలను బాగా చూసుకోవాలని చెప్పి ఫోన్ పెట్టివేసి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇంట్లో నుంచి సృజన బయటకు రాకపోవడంతో చుట్టు పక్కల వారు గమనించి ఆత్మహత్య పాల్పడ్డట్లు గుర్తించారు. విషయాన్ని సృజన బంధువులకు, పోలీసులకు సమా చారం అందించారు. విషయం తెలసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి సృజన తల్లి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సృజనకు విధన్ (5), వియాన్ (3) కుమారులు, లింకారి (8నెలల) కూతురు ఉంది. తల్లి మృతదేహం వద్ద పిల్లలు అమ్మ లే అమ్మా అంటూ ఏడుస్తూ లేపే ప్రయత్నం చేస్తుండగా అక్కడ ఉన్న వారిని కంటతడి పెట్టించింది. సృజన భర్త నరేష్ గల్ఫ్ నుంచి మంగళవారం చేరుకుంటాడు.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

నెమలి వంట.. యూట్యూబర్ రిమాండ్

తంగళ్లపల్లి, ఆగస్టు 12: నెమలి మాంసం ఎలా వండాలో చూపించిన వీడియో యూట్యూబ్‌లో వైరల్ చేసిన యూట్యూబర్ తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కోడం ప్రణయ్‌కుమార్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఎఫ్ ఆర్‌వో కల్పనదేవి తెలిపారు. జాతీయ పక్షి నెమలిని ఎలా కూర వండాలో సోషల్ మీడియాలో వైరల్ కాగా ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖాధికా రులు ప్రణయ్‌కుమార్‌ను ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. యూట్యూబర్ ప్రణయ్‌కుమార్‌ను విచారించి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎఫ్ఆర్‌వో తెలిపారు.

గల్ఫ్ ఏజెంట్‌పై కేసు నమోదు

రుద్రంగి, ఆగస్టు 12: అజర్ బైజాన్ దేశం పంపిస్తానని ఓ వ్యక్తిని మోసం చేసిన ఘటనలో కేసు నమోదు చేసినట్లు రుద్రంగి ఎస్ఐ అశోక్ సోమవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మానాల గ్రామానికి చెందిన కొలకాని రవి అనే వ్యక్తిని అజర్ బైజాన్ అనే దేశం పంపిస్తానని రూపాయలు 2,75,000 తీసుకొని వీసా ఇవ్వకపోవడంతో పాటు, డబ్బులు తిరిగి ఇవ్వకుండా నమ్మించి మోసం చేశాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అగ్నిర కిషన్‌పై ఇప్పటికే రుద్రంగి పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు కాగా వివిధ పోలీస్‌స్టేషన్‌లో కూడా కేసులు నమోదు కావడంతో ఇప్పటికే అజ్మీరా కిషన్ జైల్లో ఉన్నట్లు తెలిపారు. బాధితు లు ఎవరైనా ఉంటే నేరుగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

రాజన్న క్షేత్రంలో కిక్కిరిసిన భక్తులు

- శ్రావణం సందర్భంగా పెరిగిన రద్దీ
- సాయంత్రం ఘనంగా మహాలింగార్చన



ఆలయ ఆవరణలో, క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు

వేములవాడ కల్చరల్, ఆగస్టు 12 : వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి క్షేత్రం సోమవారం భక్తులతో కిక్కిరిసి పోయింది. శ్రావణ మాసం రెండవ సోమవారం సందర్భంగా భక్తుల తాకిడి పెరిగింది. ఆదివారం రోజున భక్తులు వేములవాడకు తరలివచ్చి శ్రీస్వామి వారి వసతిగదుల్లో విడిది చేశారు. సోమవారం తెల్లవారు జాము నుంచే భక్తులు కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకుని ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. భక్తులు రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకునేందుకు సుఎరు రెండు గంటలపాటు క్యూలైన్‌లో నిరీక్షించారు. బ్రేక్ దర్శనం, శీఘ్రదర్శనం, ధర్మదర్శనం క్యూలైన్ల ద్వారా భక్తులు ఆలయంలోకి చేరుకుని ముందుగా శ్రీవిఘ్నేశ్వరుడిని దర్శించుకుని శ్రీపార్వతిపరమేశ్వరుల సేవ లో తరించారు. సోమవారం రాజన్న దర్శనానికి 35 వేల మంది వరకు భక్తులు వచ్చినట్లు ఆలయాధికారులు అంచనా వేస్తున్నారు. ఆలయంలో ఉదయం 5.30 గంటలకు మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సాయంత్రం శ్రీస్వామి వారి కల్యాణ మంటపంలో మహాలింగార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

క్యూలైన్‌లను పరిశీలించిన ఈవో వినోద్‌రెడ్డి

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం కోడెమొక్కు, శీఘ్రదర్శనం, బ్రేక్ దర్శనం క్యూలైన్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఏఈవో రమేష్ బాబుకు, ప్రొటోకాల్ పర్యవేక్షకులు రాజన్‌బాబులను ఆదేశించారు.



కల్యాణ మంటపంలో లింగార్చనలో పాల్గొన్న భక్తులు, బ్రేక్ దర్శనం క్యూలైన్‌లను పరిశీలిస్తున్న ఈవో వినోద్‌రెడ్డి, ఏఈవో రమేష్‌బాబు, పీఆర్వో రాజన్ బాబు

క్రీడాకారులు ఒలింపిక్ స్థాయికి ఎదగాలి

- జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు శరత్‌కుమార్‌రెడ్డి
- ముగిసిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు




ట్రోఫీ, ప్రశంసాపత్రాలు అందుకున్న విజేతలతో అతిథులు

కరీంనగర్ స్పోర్ట్స్, ఆగస్టు 12: జిల్లా క్రీడాకారులు ఒలింపిక్ స్థాయికి ఎదగాలని జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. కరీంనగర్‌లోని జీఎస్ టేబుల్ టెన్నిస్ అకాడమీలో కరీంనగర్ జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలు సోమవారం ముగిశాయి. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శరత్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్‌సింగ్‌లు ట్రోఫీలను, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో నిర్వహి స్తున్న ఈ పోటీల్లో విజేతలకుగా నిలిచిన వారికి రూపాయలు 25 వేల నగదు బహుమతులను అందజేస్తున్నామని చెప్పారు. టేబుల్ టెన్నిస్ క్రీడతో ఏకాగ్రత, క్రమశిక్షణ పెంపొందుతుందని అన్నారు.

రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల నుంచి 200 మంది క్రీడా కారులు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. అండర్-12, 15 పురుషులు, మహిళ ల విభాగాల్లో సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ పోటీలను నిర్వ హించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ కోశాధికారి దారం గౌతమ్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి మద్దెల వికాస్ కుమార్, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కోచ్‌లు పాల్గొన్నారు.

● పోటీల విజేతలు :

పురుషుల సింగిల్స్ విభాగంలో లోకేష్ (కొత్తగూడెం), సంతోష్ (కరీంనగర్), పి.అజయ్ (కరీంనగర్) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. డబుల్స్ విభాగంలో లోకేష్, చైతన్య (కొత్తగూడెం), శైలేందర్, కిరణ్ (మంచిర్యాల) మొదటి, రెండు స్థానాల్లో నిలిచారు. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో వినయ్‌సాగర్, శ్వేత (నిజామాబాద్) ప్రథమ స్థానం, పి.అజయ్, అవనిరెడ్డి (కరీంనగర్) ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. అండర్-15 బాలుర విభాగంలో జ్వలిత్ (ఖమ్మం), పి.అజయ్ (కరీంనగర్), సార్విక్ (ఖమ్మం) మూడు స్థానాల్లో నిలువగా బాలికల విభాగంలో సత్య (మంచిర్యాల), వై.అవనీరెడ్డి (కరీంనగర్), అక్షర (నిజామాబాద్) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. అండర్-12 బాలుర విభాగంలో హితేష్ (ఖమ్మం), ఫజల్ (ఖమ్మం), వి.శ్రేయాస్ (కరీంనగర్) మొదటి మూడు స్థానాల్లో నిలువగా బాలికల విభాగంలో సింధూ (నిజామాబాద్), రవళిక (నిజామాబాద్), అనన్య (నిజామాబాద్) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు.

ధర్మపురి క్షేత్రంలో శ్రావణ సందడి

శివాలయాల్లో భక్తి శ్రద్ధలతో పూజలు


రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి పూజలు

ధర్మపురి, ఆగస్టు 12: ధర్మపురి క్షేత్రంలో శ్రావణ సందడి నెలకొంది. శ్రావణ సోమవారం శివాలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది. క్షేత్రానికి ఉదయం వరకు తరలి వచ్చిన భక్తులు గోదావరి నదిలో స్నానాలు చేశారు. లక్ష్మీ నరసింహ స్వామి, అనుబంధ శ్రీ రామలింగేశ్వర, క్షేత్ర సమీపంలో గల అక్కపెల్లి రాజ రాజేశ్వరస్వామి ఆలయాలకు చేరుకున్నారు. ఆలయ వేదపండితులు, అర్చకు లు శివాలయాల్లో స్వామి వారలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజ లు, అన్నపూజ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామి వారలను దర్శించుకున్నారు. సాయంత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని నంది వాహ నంపై పుర వీధుల్లో ఊరేగించారు. స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శ నం చేసుకున్నారు. ఆలయ వేదపండితులు పాలెపు ప్రవీణ్‌శర్మ, బూస ప్రవీణ్ కుమార్, జన్మంచి శ్రీనివాస్, ద్యావళ్ల విశ్వనాథశర్మ, సాయికుమార్ పాల్గొన్నారు.



స్వామి దర్శనం కోసం క్యూలైన్‌లో భక్తులు

కోటిలింగాలలో...


గోదావరిలో స్నానం చేస్తున్న భక్తులు

వెల్గటూర్, ఆగస్టు 12: శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా మండలంలోని కోటిలింగాలలో భక్తుల సందడి నెలకొన్నది. శ్రీ కోటేశ్వరస్వామికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శివ నామస్మరణతో మారు మ్రోగింది. కోటిలింగాల గోదావరిలో భక్తులు స్నానాలు ఆచరించి గోదావరి ఒడ్డున గల గంగా మాత విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం కోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని రావి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేసి జంట నాగులకు ప్రత్యేక పూజలు చేసి, పాలతో అభిషేకం చేశారు. శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామిని దర్శించుకొని అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం కిట కిటలాడింది. అర్చకులు నాగరాజు శర్మ, సంజీవ్ శర్మలు భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు.

దేవాదాయశాఖ ఏసీగా సుప్రియకు అదనపు బాధ్యతలు

నేడు బాధ్యతల స్వీకరణ



కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 12: ఉమ్మడి జిల్లా దేవాదాయశాఖ సహాయ కమీషనర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న నాయిని సుప్రియకు ఉమ్మడి జిల్లా సహాయ కమీషనర్(ఏసీ)గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సోమవారం ఆ శాఖ రాష్ట్ర కమీషనర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. మొన్నటి వరకు ఆమె నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి ఏసీగా కూడా అదనపు బాధ్యతలు నిర్వహించారు. తాజాగా జరిగిన బదిలీలో అక్కడికి కొత్త ఏసీ రావడంతో తిరిగి కరీంనగర్ సూపరింటెండెంట్‌గా పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం ఇన్‌చార్జి ఏసీగా కూడా వ్యవహరించనున్నారు. గతంలో ఇక్కడ ఏసీగా పనిచేసిన ఆకునూరి చంద్రశేఖర్ మెదక్ జిల్లాకు బదిలీ అయ్యారు. సుప్రియ మంగళవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

బంగారం షాపులో చోరీ

పెద్దపల్లిటౌన్, ఆగస్టు 12: పట్టణంలోని మిషన్ హైస్కూల్ ఏరియాలోగల ఓ బంగారం షాపులో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. సీసీ కెమెరాల వైర్లు కట్ చేసి షెట్టర్ తాళాలు పగుల గొట్టి లోనికి చొరబడి 2 తులాల బంగారం, అర కిలో వెండి అపహరించుకెళ్లారు. షాపు యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. త్వరలో దొంగలను పట్టుకుంటామని ఎస్సై లక్ష్మణ్‌రావు తెలిపారు.

రెండు దుకాణాల్లో..

శంకరపట్నం: మండలంలోని సైదాపూర్ ఎక్స్ రోడ్ వద్ద గల చికెన్ సెంటర్, హోటల్ తాళాలు పగులగొట్టి వాటిలో ఉన్న 15 వేల రూపాయలు దొంగలు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. చికెన్ సెంటర్‌లో ఐదు వేలు, హోటల్‌లో 10 వేల రూపాయల దొంగతనం జరిగిందన్నారు. బాధితులు జునసూర్ తిరుపతి, చిర్ర సం తోష్‌లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కేశవపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో..

గంగాధర: మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన సాగర్‌రెడ్డి ఆదివారం సాయంత్రం తన బంధువుల ఇంటికి వెళ్లాడు. గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు ఊడదీసి ఇంట్లోకి వెళ్లి బీరువాలోని 50 వేలు ఎత్తుకెళ్లారు. తలుపులు తీసి ఉండడాన్ని గమనించిన పొరుగువారు సాగర్‌కు సమాచారం అందించారు. ఆయన వచ్చి చూడగా బీరువాలోని నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. సాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌రెడ్డి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

శంకరపట్నం, ఆగస్టు 12: మండలంలోని మెట్‌పల్లి గ్రామం లో సోమవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా వీణ వంక మండలం జంగంపల్లి నుంచి మెట్‌పల్లి వైపు వస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను తనిఖీ చేశారు. జంగంపల్లికి చెందిన డ్రైవర్ రేగుల తిరుపతి సరైన పత్రాలు చూపకపోవడంతో ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

ఘనంగా కుంకుమ పూజలు


కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

కోరుట్ల, ఆగస్టు 12 : పట్టణంలోని జవహర్ రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాస రెండవ సోమవారం పురస్కరించుకొని కుంకుమ పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు పాలెపు రామకృష్ణ శర్మ వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలను జరిగాయి. గణపతి, పుణ్యాహవచనం పూజలను నిర్వహించిన సామూహిక శివ ముష్టి వత్రాలను నిర్వహించారు. అనంతరం మహిళలచే కుంకుమ పూజ నిర్వహించగా అధిక సంఖ్యలో మహిళల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అల్లాడి ప్రవీణ్, చిద్రాల వినోద్, తాటికొండ ఆంజనేయులు, కంఠాల బాస్కర్, బట్టు హరికృష్ణ, జిల్లా శ్రీనివాస్‌లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

మోసం చేసిన వ్యక్తిపై కేసు

పెగడపల్లి, ఆగస్టు 12: ఎరువులు, పురుగు మందుల దుకాణంలో పని చేస్తూ మోసానికి పాల్పడిన మారిశెట్టి మధు అనే వ్యక్తిపై సోమవారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్.ఐ రవికిరణ్ తెలిపారు. ఎస్.ఐ రవి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం బతికె పల్లి గ్రామానికి చెందిన మారిశెట్టి మధు అదే గ్రామానికి చెందిన క్యాస కృష్ణ అనే వ్యక్తికి చెందిన సుద్దపల్లి గ్రామంలోని ఫర్టి లైజర్ షాపులో గుమాస్తాగా పని చేస్తున్నాడు. షాపులో ఖాతాదారుల వద్ద నుంచి రూ. 2 లక్షలు వసూలు చేసుకుని వాడుకోవడంతో పాటు వాటిని కప్పి పుచ్చుకునేందుకుగాను షాపునకు చెందిన రూ. 20 లక్షల ఉద్దెర ఖాతా బుక్కలను కాల్చి వేశాడు. దుకాణ యజమాని ఇచ్చిన పిర్యాదు మేరకు విచారణ అనంతరం కేసు నమోదు చేసి మధును రిమాండ్‌కు తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు.

కొండ చిలువ సంచారం



సిరిసిల్ల టౌన్, ఆగస్టు 12 : రాజన్న సిరిసిల్ల కేంద్రం లోని విద్యానగర్ శివారు ప్రాంతం వైకుంఠ ధామం ప్రాంతంలో దాదాపు ఆరు అడుగుల పొడవు ఉన్న కొండ చిలువ సంచరిస్తోంది. ఓ వ్యక్తికి కొండ చిలువ కనపడడంతో వీడియో తీసి సోమవారం సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అవుతుంది. ఈ దృశ్యాలను చూసిన పట్టణ ప్రజలు అటు వైపు వెళ్లడానికి సాహసించడం లేదు. కొండచిలువ సంచారంతో ఆదే ప్రాంతంలో ఉన్న బీసీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులు భయపడుతున్నారు. వైకుంఠధామంకు మరో వైపు నెహ్రూపార్క్, స్విమ్మింగ్ పూల్ జనంతో నిత్యం రద్దీగా ఉంటుంది. అటు వైపు కొండ చిలువ వస్తే ఎలా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎటువంటి ప్రమాదం జరుగకముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

శంకరపట్నం, ఆగస్టు 12: ఐదు నెలల క్రితం ఓ మహిళ పోగొట్టుకున్న మొబైల్‌ను కేశవపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి తిరిగి సోమవారం అప్పగించారు. ఎస్ఐ రవి శంకర పట్నం మండలం కన్నాపూర్‌కు చెందిన ఎండీ సఫియా ఐదు నెలల క్రితం స్మార్ట్ ఫోన్ పోయిందని సీఈ ఐఆర్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రవి దర్యాప్తులో మొబైల్‌ని కనుక్కొని తిరిగి ఫిర్యాదుదారురాలికి అప్పగించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

మల్యాల, ఆగస్టు 12: కొండగట్టులోని ఓ గదిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఏ.నరేష్ కుమార్ సోమవారం తెలిపారు. ఇందులో కొడిమ్యాలకు చెందిన ఇద్దరు, కోరుట్లకు చెందిన ఇద్దరు, మేడిపల్లి, జగిత్యాల, కొండగట్టుకు చెందిన ఒక్కరు ఉన్నా రని వారి వద్ద రూ.44,060 స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

గురుకులంలో పనులు త్వరగా పూర్తి చేయాలి

- మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్



పనుల పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 12 : మండలంలోని పెద్దాపూర్ క్యాంపులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్న ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ అధికారులు, నిర్వహకులకు సూచించారు. సోమవారం గురుకులంలో చేస్తున్న పనులను డీఈ యూసీఫ్‌ను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలు, చేస్తున్న పనులను పరిశీలించి, ఇంకా అవసరమైన వాటి గురించి నివేదిక ఇవ్వాలని నిర్వహకులకు సూచించారు. పనులు చేహిస్తున్న అధికారులు, నిర్వహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులంలో ఉండే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా గదులు, స్నానపు గదులు, కిటికీలు ఏర్పాటు, దోమలు, విషపు కిటకాలు గదులోనికి రాకుండా, వాటి వల్ల విద్యార్థులకు ఎలాంటి ప్రమాదాల బారిన విద్యార్థులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. నూతన భవనంలో చేస్తున్న కరెంట్, ఫ్లబింగ్ ఏర్పాటు, గదులలో అస్వస్థంగా ఉన్న కిటికీలకు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో మొండి మోక్షిత్ ఆరోగ్యం కుదుటపడుతుందని, మరోక్క విద్యార్థి హేమంత్‌లు ఆరోగ్యం కుదపడి ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణరావు స్థానిక నాయకులతో కలిసి పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. గురుకులంలో జరుగుతున్న పనులు పరిశీలించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లింగం, గురుకుల ఇంచార్జి డీసీవో శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విద్యసాగర్, షైపాల్‌రెడ్డి, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యాదర్శులు, ఆసీఫ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి కార్యవర్గాన్ని అభినందించిన బల్దియా చైర్‌పర్సన్



కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న చైర్‌పర్సన్

జగిత్యాలరూరల్, ఆగస్టు 12 : జగిత్యాల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భోగ గంగాధర్, ఉపాధ్యక్షుడిగా భోగరాజ్‌కుమార్, జనరల్ సెక్రటరీగా గాదాసు రాజేందర్, జాయింట్ సెక్రటరీగా మానపురి మహేష్, కోశాధికారిగా కొక్కుల ప్రభాకర్, డైరెక్టర్లుగా మంచాల జమున,మ్యాన శబరి, కస్తూరి నరేష్ ,కొప్పుసందీప్, వేములశంకర్, సాంబారి కళావతిలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం చైర్‌పర్సన్ నివాసంలో మర్యాదపూర్వకంగా బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌లను కలిశారు. ఈ సందర్భంగా నూతనకార్యవర్గాన్ని చైర్‌పర్సన్ అభినందించారు. పద్మశాలి సంఘ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.

నిధుల మంజూరుకు కేంద్ర మంత్రికి వినతి

మల్యాల, ఆగస్టు 12: మండలంలోని బల్వంతాపూర్‌లో గల గ్రామ పంచాయతీ కార్యాలయం, మహిళ సంఘ నూతన భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంజయ్ నిధుల మంజూరికి హామీ ఇచ్చారు. వినతిపత్రం అందించిన వారిలో మాజీ ఎంపీటీసీ సంగని రవి, నాయకులు గాజుల మల్లేశం, బొడిగే సురేష్, పిల్లి రాజశేఖర్, హర్షవర్ధన్ ఉన్నారు

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం ప్రభుత్వం బాధ్యత

ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు సురేంద్రకుమార్

జగిత్యాల అర్బన్, ఆగస్టు 12: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు సురేంద్ర కుమార్ అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్టులు చేస్తున్న నిరసన దీక్ష సోమవారానికి పదవ రోజుకు చేరింది. ఈ దీక్షకు రైతు సంఘాల నాయకులు, బీజేపీ మహిళా మోర్చ బాధ్యులతో పాటు పలువురు సంఘీభావం ప్రకటించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మోకాళ్లపై కూర్చొని జర్నలిస్టులు నిరసన తెలుపగా, పట్టణ 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

రేషన్‌షాప్‌లోని అవకతవకాలపై కలెక్టర్ ఫిర్యాదు

మల్లాపూర్, ఆగస్టు 12 : మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని రేషన్ షాపులో జరుగుతున్న అవకతవకలపై కలెక్టర్‌కు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రేషన్ డీలర్ దేవ మల్లయ్య షాపులో బియ్యం సరఫరాలో అవకతవకాలకు పాల్పడుతున్నట్లు అప్పటి కలెక్టర్ ముషారఫ్‌అలీ సీజు చేశారు. షాపు బాధ్యతలు కుస్తాపూర్ గ్రామానికి చెందిన డీలర్ ఈరబత్తిని గంగాధర్‌కు అప్పగించారు. కానీ దేవ మల్లయ్య కలెక్టర్ ఆదేశాలను దిక్కరించి కుమారుడు షాపును దేవ సునీల్‌తో షాపులో సరుకులను సరఫరాను చేయిస్తున్నాడు. దీంతో జిల్లా కేంద్రంలో ప్రజావాణిలో పిర్యాదు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు.

క్రీడలు భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడుతాయి

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు, 12 : క్రీడలు వయస్సుతో నిమిత్తం లేకుండా ఆడటంతో మంచి భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడుతాయని సేవా భారతి అధ్యక్షుడు గాజంగి రాజమలయ్య అన్నారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర సాయికి ఎంపికైన విద్యార్థులు హర్షవర్ధన్, రాజు, గోల్డ్ మెడల్ సాధించిన రిటైర్డ్ పీఈటీ గంగాధర్‌లను సోమవారం వేంపేట గ్రామంలోని సేవా భారతి కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి కమిటీ సభ్యులు గాజంగి జయకృష్ణ, ఏలేటి ముత్యంరెడ్డి, గాజంగి రామస్వామి పాల్గొన్నారు.

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు, 12 : తపాలా శాఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్సెపెక్టర్ అంజయ్య కోరారు. తపాల శాఖ డీసీడీపీ వారి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చింతలపేట గ్రామంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ సేవలు, పొదుపు, డిపాజిట్లు, బీమా సేవలను సద్వినియోగం చేసుకుంటే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఏర్పాడుతుందన్నారు. నాయకులు మ్యాకల సుదర్శణ్, చిన్నయ్య, పంచాయతీ కార్యదర్శి హేమలత, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మౌనిక, రాధిక, బుచ్చయ్య, పాల్గొన్నారు.

ముంపు బాధితులకు న్యాయం చేయాలి

వెల్గటూర్, ఆగస్టు 12: మండలంలోని శ్రీపాద ఎల్లం పల్లి ప్రాజెక్టు ముంపు గ్రామం చెగ్యాం ముంపు బాధితు లకు న్యాయం చేయాలని సోమవారం ప్రజావాణిలో ఆర్డీవో మధుసుధన్‌కు బీసీ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ప్రాజెక్టు ముంపులో కోల్పోయిన ఇళ్లకు పరిహారం అంద జేయాలని, ఆర్ అండ్ ఆర్ ప్రభుత్వ భూమి పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. బీజేపి ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు, బీసీ సంక్షేమ సంఘం వెల్గటూర్, ఎండపల్లి మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

మొబైల్‌పోతే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి

ఎస్పీ అశోక్‌కుమార్



పోగొట్టుకున్న ఫోన్‌లను అర్జీదారులకు అందిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాలరూరల్, ఆగస్టు 12 :సెల్‌ఫోన్ పోయినా, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఇఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చునని ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టు కున్న, చోరీకి గురైన రూ. 8 లక్షల విలువ గల 43 సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీఈఐ ఆర్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకుంటే మొబైల్స్‌లోని ఈ పోర్టల్ ద్వారా ఫోన్‌ను సులభంగా స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. మొబైల్ ఫోన్‌లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటీకోర్ ఇన్‌స్పెక్టర్ రఫీక్‌ఖాన్, సీఈఐ ఆర్ టీం ఆర్ఎస్సై కృష్ణ, హెడ్‌కానిస్టేబుల్ మహమూద్, మల్లేశం, అజర్, యాకూ బ్‌లను ఎస్పీ అభినందించారు.

ఈవ్‌టీజింగ్ ర్యాగింగ్ చేయడం నేరం

ఈవ్‌టీజింగ్ ర్యాగింగ్ చేయడం నేరమని ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. ర్యాగింగ్ సైబర్ మోసాల నివారణ పై యువతకు పాఠశాల కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమంలో భాగంగా సోమవారం జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస అగ్రికల్చర్ కళాలశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై ఎస్పీ మాట్లాడారు. సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకోకూడదని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసకాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్, అగ్రికల్చర్ కళాశాల డీన్ భారత్‌భట్, ఏడీఆర్ శ్రీనివాస్, రూరల్ సీఐ కృష్ణారెడ్డి, ఎస్.ఐ సధాకర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గండి హనుమాన్ ఆలయంలో పూజలు

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు, 12 : గండి హనుమాన్ స్వామి వారి కృపతో వర్షాలు కురవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణరావు అన్నారు. సోమవారం బండలింగాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రావణ మాసంలో వర్షాలు కురవాలని గండి హనుమాన్ ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితుడు మాదవ చారి మంత్రత్సోవాల మధ్య స్వామికి గ్రామాబివృద్ధి కమిటీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ చెప్యాల రాజంతో పాటు నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులచే పూజలు చేహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, ఆలయాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రామానుజం, గంగారెడ్డి, రాజేందర్, జెట్టి లింగం, మహిపాల్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఇంద్రసేన యూత్ నూతన అధ్యక్షుడిగా రఘు

మెట్‌పల్లి , ఆగస్టు 12(ఇబ్రహీంపట్నం) : మెట్‌పల్లి పట్టణ ఇంద్రసేన నూతన అధ్యక్షులుగా సోమిడి రఘును ఏకగ్రీవంగా ఎన్నుకున్నాట్లు సంఘ సభ్యులు తెలిపారు. సోమవారం పట్టణంలోని సంఘ భవనంలో నూతన కార్యవర్గంను ఎన్నుకున్నాట్లు తెలిపారు. అధ్యక్షులుగా సోమిడి రఘు, ఉపాధ్యక్షులుగా పోట్ట గోపాల్, అమ్ముల పవన్, మాస నిఖిల్, కోశాధికారిగా సోమిడి దిలిప్, ప్రధాన కార్యదర్శిగా అమ్ముల ప్రవీణ్, సహాయ కార్యదర్శిలుగా వసంత్, నవీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను, కార్యవర్గ సభ్యులను నాయకులు అభినందించి పూలమాలలు, శాలువతో సత్కారించారు,

విద్యార్థుల ప్రతిజ్ఞ

కథలాపూర్, ఆగస్టు 12 : నశా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కథలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. మత్తురహిత భారత్‌ను ఏర్పాటుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. యువత మత్తుకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

సీఎంకు విద్యార్థుల పోస్టు కార్డులు



పోస్టు కార్డులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కోరుట్ల ఆగస్టు 12 : విద్యార్థులకు అందించే ఉపకార వేతనాలు (స్కాలర్ షిప్)లను వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప ట్టణంలోని ఆరుణోదయ డిగ్రీ కళాశాల విద్యా ర్థులు పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. కళాశాలలో బోజన విరామ సమయంలో విద్యార్థులు ఉపకార వేతనాలు అందించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డు ద్వార వినతిని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడారు. మూడు సంవత్సరాల నుంచి విద్యార్థులకు అందాల్సిన ఉపకార వేతనాలు అందడం లేదని, స్కాలర్ షిప్ అందించి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ర్యాలీగా వెళ్లి పోస్టు కార్డును పోస్టు చేసి నిరసన తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ నవీన్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి భవానిలతో పాటు ఉపాన్యాసక, నాన్ టీచింగ్ బృందాలు పాల్గొన్నాయి.

విద్యార్థులు భాషలో పట్టు సాధించాలి- డీఈవో

కొడిమ్యాల, ఆగస్టు 12 : విద్యార్థులు భాషలో పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో జనార్ధన్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని పూడూర్ ఉన్నత పాఠశాలను సందర్శించి రిజిస్టర్‌లను, రికార్డులను తనిఖీ చేశారు. భాషలో పట్టు లేనిచో విద్యార్థులకు మిగతా సబ్జెక్టులు అర్థం కావన్నారు. విద్యార్థులు ఏ భా షలో పాఠశాలలోని విద్యార్థులను సిబ్బంది దత్తత తీసుకోవాలన్నారు. సీఆర్ పీలు ప్రతి రోజు 9 గంటల లోపు ఒక పాఠ శాలకు చే రుకొని, 9 గంటల వరకు ఉపాధ్యాయు ల హాజరును ఎంఈవోకు, కాంప్లెక్స్ ప్రదానో పాధ్యాయులకు, డీఈవోకు అందించాలన్నారు. అంతక ముందు డీఈవోను ఉపాధ్యాయులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ తనిఖీ సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరాజు, ఉపాధ్యాయులు ఉన్నారు.



డీఈవోను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు పోటీ చేయాలి

బీజేపీ ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ రాంబాబు

ధర్మపురి, ఆగస్టు 12: రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పోటీ చేసి గెలవాలని బీజేపీ ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు, నియోజ కవర్గ మాజీ ఇన్‌చార్జి కన్నం అంజయ్య అన్నారు. ధర్మపురి మండలంలోని కమలాపూర్ గ్రామంలో బీజేపీ కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు సంగెపు గంగారాం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హా జరైన రాంబాబు, అంజయ్య కార్యవర్గ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక సమస్యలపై పోరాటం చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందినాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గ్రామాల్లో కార్యకర్తలు ప్రజలకు తెలియజేసి పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ధర్మపురి మండల అధ్యక్షులు సంగెపు గంగారాం, అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కుమ్మరి తిరుపతి, కాంద్రపు రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు నార్ల విజయ్, నాయకులు గాజుల రామదాసు, మండల ఉపాధ్యక్షులు స్వర్గం వీరేశం, గడ్డం శంకర్, అరుగుల మల్కన్న, బూత్ అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్, లింగారెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అసెంబ్లీ మాజీ ఇన్‌చార్జి కన్నం అంజయ్య

'మన ఊరు-మన బడి' పనుల నిధులు మంజూరు చేయాలి

రేగుంటలోని ప్రభుత్వ పాఠశాలలో గొర్రెలతో కాంట్రాక్టర్ నిరసన



పాఠశాలలోని డైనింగ్‌హాల్లో గొర్రెలతో నిరసన తెలుపుతున్న కాంట్రాక్టర్ శంకర్

మల్లాపూర్, ఆగస్టు 12 : మండలంలోని రేగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనఊరు-మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులకు నిధులు మంజూరు చేయాలని కాంట్రాక్టర్ శంకర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసిన గ్రామీణ విద్యార్థులకు కార్పొరేటు విద్యనందించాలనే ఉద్దేశంతో 2022లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పాఠశాలలో నిర్మించిన డైనింగ్ హాల్ పనులు బిల్లులు రాకపోవడంతో చేసిన పనులకు నిధులు మంజూరు చేయాలని గొర్రెలను తోలి సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 12 లక్షల అంచనా విలువతో డై నింగ్ పనులు 2022లో ప్రారంభించామన్నారు. పనులు 80 శాతం పూర్తి చేసినప్పటికి ప్రభుత్వం మారింది, దీంతో మన ఊరు-మన బడి పనులు సాగుతాయా లేదా అనేది సందిగ్ధంగా మారిందన్నారు. నేటికి బిల్లులు రాక తీవ్ర అప్పులతో ఇబ్బందుల పాలవుతున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనులకు బిల్లుల్లు మంజూరు చేయాలని అధికారుల చుట్టు తిరిగిన ఫలితం లభించలేదన్నారు. దీంతో చేసేది ఏంలేక పాఠశాలలో గొర్రెలను చోపి నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని చేసిన పనులకు బిల్లులు మంజూరు చేసి అదుకోవాలని కోరాడు.

పండగలా అల్ఫోర్స్ రెడ్ ఫెస్ట్-2024

జగిత్యాల అర్బన్, ఆగస్టు 12: సమాజంలో చోటుచేసుకునే వివిధ అంశాలను ప్రతి ఒక్కరికీ తెలియజేస్తూ, రోజూవారి మార్పులను ఎప్పటికప్పుడు విద్యార్థులకు తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.నరేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక శివవీధి అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్‌లో సృజనాత్మకంగా ఏర్పాటుచేసిన అల్ఫోర్స్ రెడ్ ఫెస్ట్-2024తో పాటు ఫ్రూట్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరేంధ ర్ రెడ్డి మాట్లాడుతూ ఫ్రూట్ ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రధా నంగా సీజనల్ ఫ్రూట్‌లతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అలాగే జీవితంలో రంగులు ఒక భాగమని వీటిని గుర్తుం చుకోవడం ద్వారా పలు అంశాలపై పట్టు సాధించవచ్చున్నారు. విద్యార్థులచే ప్రదర్శించబడిన నృత్య నాటిక ప్రదర్శనలు ఆహుతులను అలరిస్తున్నాయి. సుమారు 100మంది ఎరుపు, పసుపు రంగు దుస్తులు ధరించి పండ్ల ఆకారంలో కూర్చున్నారు. విద్యార్థుల పాడిన రైమ్స్ ఆద్యంతం ఆకర్షణీ యంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.



ఫెస్ట్ వేడుకల్లో పాల్గొన్న నరేంధర్‌రెడ్డి

రాజన్న ఆలయంలో షెడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

పెగడపల్లి, ఆగస్టు 12 : మండల కేంద్రంలోని స్వయం భూ శ్రీరాజ రాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ చేసి శంఖుస్థాపన చేశారు. ఆలయ మండపం ముందు భాగంలో కల్యాణోత్సవాలు, పలు ఉత్సవాల నిర్వహణకు గాను షెడ్డు నిర్మాణానికి గాను మండల కేంద్రానికి చెందిన మూల వెంకట్‌రెడ్డి కుటుంబం రూ. 6 లక్షల 80 వేలు విరాళంగా ఇవ్వగా నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో దాత వెంకట్‌రెడ్డితో పాటు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఒరుగల శ్రీనివాస్, గొల్లపల్లి రాంచంద్రం, శేఖర్, మాజీ సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, నర్సింహారెడ్డి, గోపి పాల్గొన్నారు.

నోట్ బుక్కులు పంపిణీ

మెట్‌పల్లి , ఆగస్టు 12 (ఇబ్రహీంపట్నం): పట్టణంలోని బంటుపేట ప్రభుత్వ ప్రైమరీ విద్యార్థులకు సోమవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు నోటు బుక్స్ స్టేషనరీ పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన ఓంకారి నవీన్ 35 మందికి నోటు బుక్‌లు, స్టేషనరీ అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీనివాస్, రాము, మారుతి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

రాయికల్, ఆగస్టు 12: మండలంలోని తాట్లవాయి గ్రామానికి చెందిన గడ్డం మహేష్‌కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.60 వేల చెక్కు మంజూరు కాగా గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోసరి మహేష్, మాజీ ఉప సర్పంచ్ లావుడ్య సంతోష్, చెట్లపల్లి రాజేందర్, సుధాకర్, మోహన్‌రెడ్డి, బద్రి శ్రీను, కిరణ్, దినేష్, రవి, గంగాధర్, భూమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత సమాజం నిర్మిద్దాం

రాయికల్, ఆగస్టు 12: మాదకద్రవ్య రహిత సమాజం నిర్మిద్దామంటూ రాయికల్ పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం ప్రతిజ్ఞ చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కింద ఐక్యమై భారతదేశ యువతను నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు విద్యార్థులు పూనుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్, నర్సయ్య, ఉపాధ్యాయులు జొంగోని రాజేశం, పి.రాజశేఖర్, చెరుకు మహేశ్వర శర్మ, కె.ప్రశాంత్, లక్కాడి రాజరెడ్డి, గంగరాజం, శ్రీనివాస్, మండలోజు రవీందర్, అయిత పద్మ, ఏనుగు రజిత పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

మల్యాల, ఆగస్టు 12: మండలంలోని తాటిపల్లి అంబెద్కర్ సంఘం నూతన కార్యవర్గంను సోమవారం ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షుడిగా బెజ్జంకి చిన్నదు ర్గయ్య, అధ్యక్షుడిగా ఉప్పరి స్వామి, ఉపాధ్యక్షునిగా రవి, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మిరాజం, సంయుక్త కార్యదర్శిగా రాజయ్య, కోశాధికారిగా నరేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు ఎన్నుకున్నారు

కేంద్ర మంత్రి పరామర్శ

కొడిమ్యాల, ఆగస్టు 12 : మండలంలోని అప్పారావుపేట గ్రామానికి చెందిన రాచకొండ హన్మంతరావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులైన ఏబీవీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, కరీంనగర్ ప్రముఖ్ గిరిబాబును, వారి కుటుంబ సభ్యులను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పరామర్శించారు. మంత్రి వెంట మాజీ ఎమ్మెల్యే శోభ, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రేకులపల్లి రవీందర్‌రెడ్డి నాయకులు బుచ్చిరాములు, లింగారెడ్డి, రాజేశం ఉన్నారు.

నేడు ధర్మపురి బంద్

ధర్మపురి, ఆగస్టు 12: బంగ్లాదేశ్‌లో నెలకొన్న హింసాత్మక పరిస్థితుల్లో హిందువులపై జరుగుతున్న నర మేధానికి నిరసనగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 13న మంగళవారం ధర్మపురిలో బంద్ నిర్వహిస్తున్నట్లు హిందూ ఐక్యవేదిక సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున సమస్త వర్తక, వ్యాపారులు, పాఠశాలల యజమానులు, అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా బంద్‌కు సహకరించాలన్నారు.

కొడిమ్యాల : బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందు దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ హిందువులకు మద్దతుగా ఈ నెల 13న మంగళవారం హిందూ ఏక్తా సమాజ్ కొడిమ్యాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బందును విజయవంతం చేయాలని హిందూ ఏక్తా సమాజ్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ఏక్తా సమాజ్ కొడిమ్యాల శాఖ నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు, 12 : వర్షాకాలంలో జరుగుతున్న వాతావరణ మార్పులతో వచ్చే సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్‌రెడ్డి సూచించారు. సోమవారం జగ్గసాగర్ గ్రామంలో వైద్య బృందాలతో ఇంటింటి ఫీవర్ సర్వే చేయించి అవరసరమైన వారికి మందులు అందజేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. గ్రామపంచాయతీ ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు లత, నిఖిల, నాగార్జున్, ఎమ్ఎల్‌హెచ్‌పీలు శ్వేత, అఖిల, అరవింద్, సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఏఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది, పాల్గొన్నారు.

శివాలయాల్లో శ్రావణ మాస పూజలు

మల్లాపూర్, ఆగస్టు 12 : మల్లాపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రావణ మాస సోమవారం సందర్భంగా శివాలయాల్లో భక్తులతో కిక్కిరిసాయి. ఈ సందర్భంగా ఆర్యవైశ్య జిల్లా సంఘం అధ్యక్షుడు మండల కేంద్రంలోని కనకసోమేశ్వర ఆలయంలోని శివలింగంకు రుద్రాభిషేకం చేసి ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణాధ్యక్షుడు మైలారపురాంబాబు, ప్రముఖ వ్యాపారవేత్త ర్యాగేల్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల వితరణ

మెట్‌పల్లి , ఆగస్టు 12(ఇబ్రహీంపట్నం): పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాల విద్యార్థులకు సోమవారం పట్టణానికి చెందిన వ్యాపారవేత్త మా డిశెట్టి నవీన్ వంద మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండ ఉండేందుకు స్టీల్ ప్లేట్లు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు ఇవ్వడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె నారాయణ అన్నారు.